# ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి



చందునాయక్ (ఫైల్ )

తరిగొప్పుల, డిసెంబర్ 10 : అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై దూది మెట్ల నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బాల్య తండాకు చెందిన భూక్యా చందునాయక్(28) జాలుబాయ్ తండాకు చెందిన తన బావ సభావత్ తిరుపతి ట్రాక్టర్‌ను రిపేరు చేయించేందుకు ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు తీసుకెళ్లాడు. రిపేరు అనంతరం తిరిగి వస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ పడిపోవడంతో చందునాయక్ తలకు తీవ్రగాయాలై స్పృహ కోల్పోయాడు. గమనించిన స్థానికులు బాధితుడిని జనగామలోని ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

**బాల్యతండాలో విషాదం.. :** ట్రాక్టర్ అదుపుతప్పి పడిపోయిన ఘటనలో చందునాయక్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు విలపించారు. ఈ ఘటన విషయం తెలుసుకుని రోదించారు. మృతుడి భార్య భూక్యా జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు



★హన్మకొండ-కరీంనగర్‌కు వెళ్లే మేన్‌రోడ్డుకు, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌మార్ట్స్, ఫైవుడ్స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం) గలది. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866324417.
NTW-321477

కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మకం



★GWMC పరిధి ధర్మారం, నర్సంపేట్ రోడ్ న్యూ వెంచర్ 20 ఎ. బుకింగ్ మొదలైంది. మా పాత వెంచర్లో రీసెలింగ్ ప్లాట్లు కలవు. వరంగల్ కీర్తి నగర్, ఆరేపల్లి, చింతగట్టు, ఒగ్లాపూర్, ఘన్‌పూర్ (స్టే), O/o. సుబేదారి, HNK. T.స్వామి. సెల్: 9618331226.
NTW-5805

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

CHANGE OF NAME

I, the undersigned **KHAN ABDUL ABID** (New Name) previously called **ABDUL ABID KHAN** (Old Name), and Residing at H.No. 11-23-792, L.B. Nagar, Warangal Dist. T.S. India, and solenbly declare.

WANTED

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

- *భారీగా పడిపోయిన చికెన్ ధరలు*
- *ప్రస్తుతం విత్ స్కిన్ రూ.120, స్కిన్‌లెస్ రూ.140*
- *ఎన్నికల సమయంలో రూ.250కి పైనే..*
- *కార్తీక మాసం, అయ్యప్ప దీక్షలతో తగ్గిన ధరలు*

# కొండ దిగిన కోడి



ములుగులోని ఫారమ్‌లో పెరుగుతున్న కోళ్లు

ములుగు, డిసెంబర్10 (నమస్తేతెలంగాణ)/ జనగామ రూరల్ : నిన్నా, మొన్నటి వరకు ఆకాశాన్నంటిన చికెన్ ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయి. రోజురోజుకూ ధరలు పడిపోతుండడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల క్రితం వరకు చికెన్ ధరలు చుక్కలు చూపించాయి. ప్రస్తుతం ఎన్నికలు పూర్తవడం, కార్తీక మాసం, అయ్యప్ప, హనుమాన్, భవానీ మాలలు వేస్తుండడంతో మాంసం అమ్మకాలు తగ్గి ధరలు పడిపోయాయి. ప్రస్తుతం విత్ స్కిన్ రూ.121, స్కిన్‌లెస్ రూ.140, లైవ్ కిలో రూ.90 చొప్పున అమ్మకాలు చేస్తున్నారు. రెండు నెలల క్రితం విత్ స్కిన్‌రూ.240, రూ, స్కిన్ లెస్ 260, బోన్‌లెస్ రూ. 450, లైవ్ రూ.150ఉంది. ఇప్పుడు చికెన్ తక్కువ ధరకే దొరుకుతుండడంతో మాంసం ప్రియులు ఖుషీ అవుతుండగా, కోళ్ల వ్యాపారులు మాత్రం నష్టాల పాలవుతున్నారు. చికెన్ ధరలు తగ్గడానికి వ్యాపారులు పలు కారణాలు చెబుతున్నారు. కోళ్లు ఒక సైజ్ వరకు వచ్చిన తర్వాత కచ్చితంగా అమ్మాలి. లేకుంటే వాటికి మేత ఎక్కువగా పెట్టడంతోపాటు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ తగ్గి, కోళ్లు భారీగా రావడంతో ధర తగ్గింది. ఎన్నికల నేపథ్యంలో డిమాండ్ ఉంటుందని వ్యాపారులు పెద్ద ఎత్తున సీడ్ వేశారు. తీరా ఎన్నికల్లో అనుకున్న స్థాయిలో కోళ్లు అమ్ముడు కాలేదు. ఎన్నికలు ముగియడంతో ధర పడిపోయింది. దీంతోపాటు ప్రస్తుతం కార్తీక మాసం, అయ్యప్ప, హనుమాన్, భవానీ మాలలు, పూజలు ఉండడంతో మాంసం అమ్మకాలు తగ్గాయి. ములుగు జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో చికెన్ ధరలు తగ్గడంతో కొనుగోలుదారుల సంఖ్య పెరుగుతున్నది. ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలతో పాటు చలి తీవ్రత ఎక్కువ కావడం కూడా ధరలు తగ్గేందుకు దోహద పడినట్లయింది.



## *డిమాండ్ తగ్గి అందుబాటులోకి..*

ప్రతి ఏటా నవంబర్, డిసెంబర్ మాసాల్లో చికెన్‌కు డిమాండ్ తగ్గి రేట్లు గతంలో కంటే తీవ్రంగా తగ్గుతాయి. మాంసాహార ప్రియులకు మటన్‌తో పోల్చుకుంటే చికెన్ రేటు తక్కువగా ఉంటుంది. దీంతో ఎక్కువ శాతం ప్రజలు చికెన్ వైపు మొగ్గు చూపుతారు. చలికాలంలో కోళ్లు ఎక్కువ రోజులు పెరగకుండా నిర్ణీత బరువుకే అమ్మకాలు జరుగుతాయి. కార్తీక మాసంలో పూజలతో పాటు ఇతర కారణాల వల్ల చికెన్‌కు డిమాండ్ తగ్గుతుంది. దీంతో కోళ్ల ఫారాల యజమానులు అన్ని సీజన్‌ల కంటే చలికాలంలో తక్కువ ధరకే కోళ్లను విక్రయిస్తుంటారు.

## *నష్టాల్లో పౌల్ట్రీ యాజమానులు*

ధరలు, అమ్మకాలు పడిపోవడంతో పౌల్ట్రీ వ్యాపారులు తీవ్ర నిరాశలో ఉన్నారు. రోజురోజుకూ ధరలు తగ్గుతుండడంతో నష్టాలను చవిచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఉత్పత్తి భారీగా పెంచారు. కానీ, అందుకు తగినట్లు అమ్మకాలు లేకపోడంతో ఆందోళన చెందుతున్నారు. లాభాలు రావడం పక్కనపెడితే రెండింతలు నష్టాలు వచ్చాయని వాపోతున్నారు. కిరాయి, లేబర్, ఇతర ఖర్చులు సొంతంగా భరించాల్సి వస్తుందని తెలుపుతున్నారు. కార్తీకమాసం, మాలధారణలు ముగిస్తే ధరలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.



## కోళ్ల అమ్మకం తగ్గింది..

ఎన్నికల సమయంలో చికెన్ ధరలు బాగున్నాయి, ఎన్నికలు ముగియడంతో పాటు కార్తీక మాసం, అయ్యప్ప, హనుమాన్, శివభక్తుల పూజలు ఉండడంతో మాంసం విక్రయాలు తగ్గాయి. దీంతో ఎక్కువ మంది చికెన్ తీసుకోవడం లేదు. దీంతో అమ్మకాలు తగ్గి నష్టాలు వస్తున్నాయి. వచ్చే నెల నుంచి కొంత గిరాకీ పెరుగుతుందని భావిస్తున్నాం.

*– ఎండీ, సర్వర్ చికెన్ సెంటర్ యాజమాని సిద్దెంకి, జనగామ*

# వెబ్ మొబైల్ అప్లికేషన్ కోర్సులో గిరిజన నిరుద్యోగ మహిళలకు శిక్షణ

ఏటూరునాగారం, డిసెంబర్10 : ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 18 నుంచి 30 ఏళ్లలోపు గిరిజన నిరుద్యోగ మహిళలకు ఐటీడీఏ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన నిర్మాణ్ సంస్థ ద్వారా ములుగు జిల్లాలోని జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో 2 నెలల పాటుగా వెబ్ మొబైల్ అప్లికేషన్ కోర్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ పీవో అంకిత్ ఆదివారం తెలిపారు. ఈ శిక్షణ కోర్సులో హెచ్‌టీఎంఎల్, జావా, జావా స్క్రిప్ట్, పీహెచ్‌పీ, సీఎస్ఎస్, బూట్ స్ట్రాప్ ఈసాఫ్ట్ వేర్ రంగాలను నేర్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థినులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం, కోర్సు మెటీరియల్ అందించడంతో పాటు, ఇంటర్నెట్, అధునాతన కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, రోజూవారి వార్త పత్రికల సరఫరా, అనుభవజ్ఞులైన బోధన సిబ్బందితో శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పొందే వారు డిగ్రీ, ఆపైనా ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన గిరిజన నిరుద్యోగ మహిళలు తమ విద్యా ధ్రువపత్రాలతో ఈనెల 16న జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు హాజరు కావాలని పీవో సూచించారు. ఇందుకు సంబంధించి ఏటూరునాగారం, వాజేడు (వెంకటాపురం, నూగూరు) మండలాలకు చెందిన వారు 94903 41911, మంగపేట, కన్నాయిగూడెం, తాడ్వాయి మండలాల వారు 80089 32159, గోవిందరావుపేట, ములుగు, వెంకటాపూర్ మండలాలకు చెందిన వారు 79816 33716 సెల్ నంబర్లకు కాల్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు.

# చికిత్స పొందుతూ బోడకుంటి సోదరుడి మృతి

బచ్చన్నపేట, డిసెంబర్ 10 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు సోదరుడు బోడకుంటి అంజయ్య (65) చికిత్స పొందుతూ మృతి చెం దాడు. వివరాల్లోకి వెళ్తే.. బోడకుంటి అంజయ్య ఉపాధి కోసం కొంతకాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బచ్చన్నపేటకు వచ్చారు. ఈ నెల 6న బైక్‌పై వెళ్తుండగా ఆలేరు రోడ్డులో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కేజీవీల్స్ తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. ఈ నేపథ్యంలో పరిస్థితి విషమించడంతో అంజయ్య ఆదివారం మృతి చెం దాడు. ఎన్నికల కోసం ఇక్కడికి వచ్చిన అంజయ్య రో డ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందడంతో కుటుం బ సభ్యు లు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కంకల సతీష్ తెలిపారు.

**మృతుడి కుటుంబానికి పరామర్శ**

అంజయ్య కుటుంబాన్ని ఆదివారం సాయంత్రం శాసనమండలి మాజీ చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంజయ్య మృతి కుటుంబానికి తీరని లోటన్నారు.

# కూతురిపై లైంగికదాడి.. తండ్రికి 20 ఏళ్ల జైలు

- *తీర్పునిచ్చిన హనుమకొండ జిల్లా జడ్జి*
- *ఎల్కతుర్తి మండలంలో ఘటన*

ఎల్కతుర్తి, డిసెంబర్ 10: కూతురిపై లైంగికదాడికి పాల్పడిన తండ్రికి 20 ఏండ్ల జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బీ అపర్ణాదేవి తీర్పునిచ్చారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన నిందితుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. కుమార్తె హనుమకొండలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ వేసవి సెలవుల్లో ఇంటికి వచ్చింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కూతురిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలు ఏడుస్తూ భయం భయంగా ఉండడం గమనించిన తల్లి ఏమైందని అడగ్గా, జరిగిన విషయాన్ని తల్లికి చెప్పింది. దీంతో తల్లి ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరిపారు. బాలిక వివరాలు చెప్పడంతో పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో భాగంగా నేరం రుజువు కావడంతో తండ్రికి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.10వేల జరిమానా విధించారు. బాధితురాలికి రూ.4లక్షల పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కాగా కేసును పర్యవేక్షిస్తూ నిందితుడికి శిక్ష పడేలా చేసిన ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై రాజుకుమార్, కోర్టు కానిస్టేబుల్ రవిని పోలీస్ అధికారులు అభినందించారు.